## మినీకథ
# మీనాక్షీ'స్ ఎమ్నీషియా

డొమెస్టిక్ సైన్సులో యూనివర్సిటీ ఫస్ట్‌గా పాసయిన మీనాక్షికి లెక్చరర్ ఉద్యోగం వచ్చింది.

మరో రెండు నెలలలో ఇంగ్లండులో డాక్టర్‌గా పనిచేస్తున్న ఒక ధనవంతుడైన వరునితో పెళ్ళి జరగడం, తర్వాత భర్తతో పాటు విదేశం వెళ్ళిపోవడం అన్నీ ఒకదాని వెనుక ఒకటి జరిగిపోయాయి.

మీనాక్షి పుట్టింటివారు, అత్త మామలు, స్నేహితులు, చుట్టాలు అందరూ ప్రత్యేకంగా విచారించారు. దానిక్కారణం ఆమె చేతి అద్భుతమైన వంటల్ని రుచి చూసే భాగ్యం కరువైపోవడమే! నిజానికి మీనాక్షి పాకశాస్త్రంలో ప్రవీణురాలంటే ఏమీ అతిశయోక్తి కాదు. అంత చక్కటి రుచికరమైన వంటలు వండగల మీనాక్షికి తన వివాహ జీవితంలో వంటల రంగంలో నిరుత్సాహమే ఎదురైంది. కారణం ఎక్కువకాలం బ్రహ్మచారి జీవితంతో మీనాక్షి భర్త డబ్బా తిళ్ళు (టిన్డ్ ఫుడ్స్) మొదలైనవి తినడానికి బాగా అలవాటుపడిపోడమే. నిత్యం రోగుల సంరక్షణలో ఊపిరి తీసుకోడానికి కూడా టైములేని ఆ బిజీ డాక్టరు మీనాక్షిని ఏమీ ప్రోత్సహించలేదు. వండిన వంటలన్నీ ఎదురుచూస్తుంటే ఏదో అయిందనిపించి, వెంటనే డ్యూటీకెళ్ళిపోయేవాడు. పరిస్థితి ఇలా సాగి సాగి, మిక్కిలి నిరుత్సాహవంతురాలైన మీనాక్షికి వంటల విషయంలో ఎమ్నీషియా ప్రారంభమైంది. నెమ్మది నెమ్మదిగా పాకశాస్త్ర పరిజ్ఞానాన్నంతా కోల్పోయింది. అంతేకాకుండా భర్తతో పాటే మాడిల్స్, కేసరోల్సు, ఓక వేపుడ్సు తినడానికి బాగా అలవాటు పడిపోయింది.

ఉన్నట్టుండి హఠాత్తుగా ఓ మార్పు జరిగింది. మీనాక్షి భర్తకి ఒక మెడికల్ కాన్ఫరెన్స్ రీత్యా బర్మింగ్‌హామ్ కాంపులో ఒక పదిహేను రోజులపాటు ఇండియన్ మీల్సు తినే అవకాశం కల్గింది. అంతే, అతగాడి మనసు కాన్ఫరెన్స్ అయిపోయినా ఆ వంటల మీదే విర్చిపోయి, మీనాక్షిని రోజూ అవే చేయమని పోరసాగేడు. అలాగే అని పైకి చెప్పింది కాని, మనసులో దిగులు! ఒకటే దిగులు!! 'ఎట్లా? నేనవ్నీ మర్చిపోయానే?' అని. అయితే మీనాక్షి మెదడులో పాదరసంలా తళుక్కుమని ఒక ఆలోచన కల్గింది. వాళ్ళింటికి బహుదూరంలో వున్న ఒక ఇండియన్ రెస్టారెంట్‌కి ఫోన్‌చేసి తన భర్తకి నచ్చిన వంటల జాబితా యిచ్చి ప్రతిరోజూ ఇద్దరు మనుష్యులకి సరిపడేటట్టు పంపించమని ఆర్డరు చేసింది. ఆ ఆర్డరు చాల సక్రమంగా కొనసాగుతోంది. మీనాక్షి భర్త ఎంత పని వున్నా సరే తృప్తిగా భోజనం చేసి, డొమెస్టిక్ సైన్సు స్టూడెంట్‌ని పెళ్ళాడ్డం తన భాగ్య మేనని మురిసిపోతూ మీనాక్షిని మెచ్చుకొనేవాడు.

ఒకనాడు అరడజను మంది భారతీయుల్ని (తన పాత బ్రహ్మచారి స్నేహితులను) వెంటేసుకొని మధ్యాహ్నం భోజనం టైమ్‌కి హఠాత్తుగా వచ్చేసేడు. ముందురోజు మాట మాత్రంగా నైనా ఈ విషయం చెప్పుంటే మీనాక్షి ఎక్కువగా భోజనం ఆర్డరు చేసి వుండేది. పొద్దున సర్జరీనుండి ఫోన్ చేసి, కొంతమంది స్నేహితులు నిన్ను చూడ్డానికి వస్తున్నారని చెప్పాడే కాని, నీ వంటలు తినడానికని చెప్పనేలేదు.

అనుకోని పరిస్థితి ఎదురయ్యేసరికి మీనాక్షి తన ఎమ్నీషియా విషయాన్ని ఆ డాక్టర్లందరికీ వివరించి, తన భర్తని క్షమాపణలు కోరి, ఇంకో ఆరు మీల్సుని ఎక్స్‌ట్రాగా ఇండియన్ రెస్టారెంటుకి ఆర్డరు చేసి ఆ గండంనుండి బయటపడింది.

–సత్యవతి రుద్రావఝల




# పెండేకంటి పబ్లిక్ స్కూల్



(సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, (C.B.S.E) భారత ప్రభుత్వంకు అనుబంధం)

**ఇల్లూరు, కొత్తపేట – 518186**
**బనగానపల్లి (తాలూకా), కర్నూలు (జిల్లా), ఆంధ్రప్రదేశ్**

# అడ్మిషన్లు కలవు

12 ఎకరాల సువిశాల నందనవనంలాంటి పై ఇంగ్లీషు మీడియం బాలబాలికల రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూలులో అనుభవజ్ఞులు, అధిక విద్యావంతులైన **ఉపాధ్యాయులతో అత్యుత్తమమైన** చదువు చెప్పబడుచున్నది.

**విశిష్టతలు :** 1) చక్కటి అన్ని సౌకర్యములు కల హాస్టల్ వ్యవస్థ కలదు. 2) సంగీతము, నాట్యము మరియు యోగవిద్య మొదలగునవి విశేషించి ప్రబోధించబడును.

**ఈ సంవత్సరము నుండి 11వ తరగతి ప్రారంభించబడుచున్నది.**

L.K.G. నుండి 11 వ తరగతి వరకు అడ్మిషన్లు కలవు. ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారమ్‌లు రూ. 10/-లను M.O. ద్వారా చెల్లించి పొందవచ్చును.

ప్రిన్సిపాల్

★ స్టేట్ గవర్నమెంటు ఇంగ్లీషు మీడియం స్కూలులో 10 వ తరగతి పాసయిన విద్యార్థులు 11 వ తరగతిలో చేరవచ్చును.